విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

నేటి నుంచి ఓటరు జాబితా పరిశీలన

- ఆగస్టు 21వరకు బిఎల్ఓల ద్వారా ఇంటింటికి సర్వే
- జిల్లా వ్యాప్తంగా సమగ్ర ఓటరు సర్వేకు రంగం సిద్ధం
- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ఈ నెల 21 నుంచి నెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ఇంటింటా ఓటరు జాబితా పరిశీలన చేపట్టనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 తేదీ వరకు సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను బూత్ లెవల్ అధికారులు నిర్వహిస్తారన్నారు. ఈ దృష్ట్యా దోషరహిత, పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు గుర్తింపు పొందిన రాజకీయపార్టీలు సహకరించా లని కోరారు. అర్హత ఉన్న వారికి ఓటుహక్కు కల్పించేందుకు ఫారం-6 ద్వారా ధరఖాస్తు స్వీకరించడం, ఫారం-7 ద్వారా తొలగింపుకు, ఫారం-8 ద్వారా మార్పుల కొరకు దరఖాస్తుచేసుకోవచ్చన్నారు. మృతి చెందిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలను ఇంటింటా సర్వేలో నమోదు చేస్తారన్నారు. ఈ సర్వేలో గ్రామ, వార్డు వాలంటీర్లు పాల్గొనరని ఆయన స్పష్టం చేశారు. 2024 జనవరి 5వ తేదీన ఓటర్ల జాబితా తుది ప్రచురణ జరుగుతుంద న్నారు. ఈ సమావేశంలో సిర్రా భరత్(బిఎస్ పి), నెరుసు నెలరాజ(బిజేపి) పి. కిషోర్ (సిపియం), ఆర్. రామ్మోహనరావు(కాంగ్రెస్), బొద్దాని శ్రీనివాస్(వైసిపి) , పాలి ప్రసాద్ (టిడిపి) పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సర్వే సక్రమంగా జరగాలి

జిల్లా కలెక్టర్ పి . పశాంతి

విశాలాంధ్ర -భీమవరం : ఇంటింటికి వెళ్లి ఓటర్లు జాబితా సర్వేచేసే కార్యక్రమంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా పగడ్బం దీగా నిర్వహించా లని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురు వారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పీ.ప్రశాంతి ఓటర్లు జాబితా స్వచ్చీకరణకు చేయ వలసిన పనులపై అవగా హన కార్యక్రమాన్ని జిల్లా లోని అన్ని నియోజకవర్గాల బి.ఎల్.వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా లోని ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తణుకు, తాడేపల్లిగూడెం, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈ ఆర్ ఓ లు, తహసిల్దారులు, ఎలక్షన్ డీటీలు, బిఎల్వోలు, ఆయా నియోజకవర్గాల నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఈనెల 21 నుండి ఆగస్టు 21 వరకు సర్వే జరుగుతుందని ప్రత్యేక ఓటర్లను గుర్తింపు చేయాలని ట్రాన్స్ జెండర్, వికలాంగులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో హెూమ్ లెస్ పీపుల్ ను ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. జగనన్న కాలనీలకు వచ్చినవారు వివరాలు మ్యాపింగ్ ల ద్వారా మానిటరింగ్ చేసుకోవాల న్నారు. చనిపోయిన వ్యక్తుల పేర్లను వారి కుటుంబ సభ్యుల ద్వారా వివరాలు తెలుసుకొని, తగిన ఆధారాలతో ఓటర్ జాబితా నుండి పేర్లు తొలగించాలన్నారు. ఈ సందర్భంగా నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ ట్రెనింగ్ పొందిన సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ట్రైనింగ్ లో భాగంగా ప్రశ్నలు వేసి సిబ్బంది నుండి ఎన్నికల ప్రక్రియ పై తీసుకున్న అవగాహనను పరీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ కె.కృష్ణవేణి, డి ఎల్ డి ఓ కెసిహెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

గ్రామ సహాయకుల ధర్నా

విశాలాంధ్ర - లింగపాలెం : రెవెన్యూ గ్రామ సహాయకులు గురువారం లింగపాలెం తహశీ ల్దార్ కార్యాలయం ముందు తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేశారు. ప్రమోషన్లు కల్పించాలని, జీతాలు పెంచాలని, తొలగించిన డిఎను తిరిగి ఇవ్వాలని, డిఎ రికవరీని ఆపాలని, నామినీగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. ధర్నా అనంతరం ఉప తహశీల్దార్ సునీతకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమానికి పకీరు, ఆనంద్, సురేష్ నాయకత్వం వహించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే సురక్ష

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష నిర్వహిస్తున్నట్లు ఎంపిపి దారబోయిన లక్ష్మి తెలిపారు. వెలగపాడు పంచాయతీలోని వీరభద్రంవరం గ్రామంలో సర్పంచ్ నైనారపు జలపాలు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగనన్న సురక్షను వినియోగించు కోవాలని ఆమె తెలిపారు. అనంతరం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధు,వైసిపి మండల కన్వీనర్ శ్రీనురాజు, ఉమ్మడి తేజ, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మూడిళ్ళల్లో దొంగలు పడ్డారు

విశాలాంధ్ర - లింగపాలెం : భోగోలు, ములగలంపాడులో మూడు ఇళ్ళల్లో దొంగలు పడ్డారు. ఇళ్ళల్లో ఎవ్వరూ లేని సమయంలో తాళాలు పగలుగొట్టి బుధవారం రాత్రి లోపలికి ప్రవేశించి దొంగతనాలు చేసినట్టు పోలీసులు తెలిపారు. భోగోలులో ఎం.వరప్రసాద్, పి.తులసిరావు ఇంట్లో, ములగలంపాడులో పి.శివన్నారాయణ ఇంట్లో దొంగతనాలు జరిగాయి. ఈ ఇళ్ళల్లో ఉన్న రూ. 40 వేలు నగదు, బంగారపు ఉంగరం, బంగారపు గాజులు, గొలుసు, వెండి ఆభరణాలు దొంగిలించుకుపోయినట్టు ప్రాధమిక సమాచారమని పోలీసులు తెలిపారు. దొంగతనం జరిగిన ఇళ్ళను ధర్మాజీగూడెం ఎస్ఐ చెన్నారావు పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

ఐసర్ వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ఐసర్ వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొయ్యలగూడెం గ్రామ శివారున గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మచిలీపట్నానికి చెందిన దేవి కిరణ్ కుమార్ (41) తండ్రి నాగేంద్ర రెడ్డి, హైవే పనుల నిమిత్తం ఉపాధికని వచ్చి కొయ్యలగూడెం గ్రామ శివారులో రోడ్డు పనులు నిర్వహిస్తూ ఉండగా వరంగల్ వెళుతున్న డీసీఎం వ్యాన్ కిరణ్ కుమార్ ను ఢీకొనడంతో మృతి చెందడం జరిగిందని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ జి జె విష్ణువర్ధన్ తెలిపారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో అర్హత కలిగిన 9వ, 10వ తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుచున్న బిసి, ఇబిసి, సంచార జాతుల కులాలకు చెందిన విద్యార్థులు పీయం యశస్వి ఉపకార వేతనములు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారిత అధికారి నాగరాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆగష్టు 10వ తేదీ లోపు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలకు మించరాదన్నారు. నేషనల్ టెస్ట్ ఏజెన్సీ వారు సెప్టెంబర్ 29వ తేదీన పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తారు.

గిరిజనులకు న్యాయం చేయండి

- పోలవరంలో ఎక్కువ శాతం ముంపునకు గురయ్యేది గిరిజన కుటుంబాలే
- గత ఎడాది గోదావరి నష్టపరిహారం నేటికీ అందని దుస్థితి
- మళ్లీ వరదలు వస్తున్నాయి ముందస్తు చర్యలు చేపట్టండి
- పోడు భూములకు పట్టాలిచ్చి న్యాయం చేయండి
- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కారం దారయ్య, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-వేలేరుపాడు: అనేక ఏళ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజనులను ఓటు బ్యాంకుగా చూడటం మాని వారికి అన్ని విధాలుగా ప్రభుత్వాలు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కారం దారయ్య, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు.సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య అధ్యక్షతన మద్దిగట్ల గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా 2వ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారం దారయ్య, కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఎన్నికల ముందు గుర్తొచ్చే గిరిజనులను ఆ తర్వాత పట్టించుకునే వారే కరవయ్యారన్నారు. ఎన్నో ఏళ్లుగా గిరిజనులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయని వాపోయారు. అభివృద్ధి లేని మారుమూల గ్రామాల్లో కనీస వసతులు లేక ఆదివాసీలు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారులు లేక వైద్య సౌకర్యం అందక విద్యకు నోచుకోక గిరిజన కుటుంబాలు ఎంతో నష్టపోతున్నాయన్నారు. ప్రభుత్వ హామీలు ఎన్నికలకు ముందే కానీ ఆపై అమలుకు నోచుకోవటం లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో త్యాగం చేస్తున్న గిరిజనులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాల్సిన ప్రభుత్వాలు నిండా మునిగినా పట్టించుకునే పరిస్థితుల్లో లేవన్నారు. గత ఏడాది వరదల వలన నష్టపోయిన కుటుంబాలకు నేటికీ పరిహారం ఇవ్వకపోవడం ప్రభుత్వాలకు సిగ్గుచేటన్నారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సబ్ కమిటీ సభ్యులు పొట్టిగా సత్యనారా యణ ఆధ్వర్యంలో జిల్లా నూతన గిరిజన సమాఖ్య ఎన్నుకున్నారు. 15 మంది సభ్యులతో ఏర్పాటైన జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులుగా పిట్టా ప్రసాద్, కారం దారయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు కరటం వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర మధు, రేపాకగొమ్ము ఉపసర్పంచ్ సోడే ప్రసాద్,

వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పేర్ల వెంకటేశ్వర్లు, మడివి కామయ్య, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంగాల గంగరాజు, బంధం నాగేశ్వరరావు, మద్దిగట్ల శాఖ కార్యదర్శి సోడే సత్తిబాబు, మహిళ నాయకురాలు పిట్ట సాయమ్మ, భద్రకేలి తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న గోదావరి వరద

విశాలాంధ్ర - వేలేరుపాడు : ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గోదావరి వరద అంతకంతకు పెరుగు తూనే ఉంది. గురు వారం సాయంత్రానికి భద్రా చలం వద్ద 43 అడుగులకు చేరుకోవ డంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మండలంలోని ఎద్దువాగు పోటెత్తడంతో రెండు పంచాయతీల్లోని కోయిదా, కాచారం, కట్కూరు, టేకూరు, ఎడవల్లి, సిద్ధారం, బురెడ్డిగూడెం, టేకుపల్లి, పూసుకుంది, తాళ్లగొంది తదితర 16 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి పరివాహక ప్రాంతాలైన రేపాకగొమ్ము, తాట్కూర్ గొమ్ము, తిరుమలాపురం, నార్లవరం, చిగురుమామిడి తదితర లోతట్టు గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తమ సామాగ్రిని తరలిస్తు న్నారు. ముంపు గ్రామాల్లోని ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి సమాచారం తెలుపుతూ అప్రమత్తం చేస్తున్నారు.

పునరావాసంలో పొరపాట్లకు తావుండకూడదు

జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి

విశాలాంధ్ర-వేలేరుపాడు : వరద ముంపునకు గురయ్యే గ్రామాల లోని ప్రజలకు వరద సహాయక చర్యలకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి అధికారులను ఆదేశించారు.వేలేరుపాడు మండలం శివకాశీపురం లో వివిధ శాఖల అధికారులతో గురువారం జేసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ గోదావరి నదికి వరద నీరు పోటెత్తుతున్నదని, ప్రజలకు వరద సహాయ, పునరావాస కార్యక్రమాలలో ఎటువంటి లోపం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం వివిధ గ్రామాలలో పర్యటించి వరద పరిస్థితిని జేసీ పరిశీలించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి సత్యనారాయణ, ఆర్డీఓ ఝాన్సీరాణి, జలవనరుల శాఖ ఎస్ఈ శ్రీనివాసరావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మంజుభార్గవి, వైద్య, గిరిజన సంక్షేమం, అగ్నిమాపక శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు
రూ. 13.70 లక్షలతో ట్యాంకు నిర్మాణం

విశాలాంధ్ర - లింగపాలెం : నరసన్నపాలెం పంచాయతీలోని కళ్ళేపల్లివారిగూడెంకు 25 వేల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి ట్యాంక్ మంజూరైంది. దీనికోసం గ్రామీణ నీటి సరఫరా పథకంలో ప్రభుత్వం రూ. 13.70 లక్షలు కేటాయించారు. పనుల కోసం టెండరు ఖరారైంది. దీని నిర్మాణాన్ని ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ గ్రామంలో తాగునీటి సమస్య ఉంది. 3 వేల జనాభా ఉన్న గ్రామంలో భూగర్భ జలాలు లేవు. దీంతో ఆరున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న వెంకటాపురం సమీపంలోని అటవీ ప్రాంతంలో బోరులు వేసి పైపులైను ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ నీటిని ప్రధాన గ్రామంలో నిర్మించిన లక్షా 20 వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులోకి, శివారు గ్రామమైన తిమ్మక్కపాలెంలో నిర్మించిన లక్షా 20 వేల లీటర్ల సామర్థ్యం గల మరో ట్యాంకుల్లోకి పంపించి ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. వీటితోపాటు బుల్లావారిగూడెంలో 25 వేల లీటర్ల సామర్థ్యంగల ట్యాంకు నిర్మించి దీని ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. దూరం నుంచి పైపులైను ద్వారా నీటిని సరఫరా చేయటం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయి. నరసన్నపాలెం పంచాయితీ కళ్ళేపల్లివారిగూడెంలో తాగునీటి ఎద్దడి ఉంది. దీనిని పరిష్కరించాలని ఎంపీపీ ముసునూరు వెంకటలక్ష్మి అధికారు లను కోరారు. దీనిపై స్పందించిన అధికారులు ట్యాంకు మంజూరు చేశారు. ఈ ప్రాంతంలో వేసిన బోరులో నీరు పుష్కలంగా పడింది. ఇక్కడ నీటినే ట్యాంకులోకి ఎక్కించి ప్రజలకు సరఫరా చేస్తామని అధికారులు తెలిపారు. ఈ ట్యాంకు నీటిని ఈ ప్రాంత వాసులే కాక గ్రామంలోని ఇంకొం దరికి సరఫరా చేయ వచ్చని అంటున్నారు. ఈ ప్రాంతంలో వేసిన బోరులో నీరు పడటం అదృష్టంగా భావిస్తు న్నారు. ఇక్కడ ట్యాంకు నిర్మాణం పూర్తయితే గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తదని అధికారులు అంటున్నారు.

CHANGE OF NAME

I, SIRIGINEEDI SESHA RAMA VEERANJANEYULU (New Name), S/o. Venkateswara Rao, Resident of D.No.3-66, Main Road, Near Ramalayam, Palamuru Village, Palakol Mandal, West Godavari District, A.P. State, Pin-534245 changed my name SIRIGINEEDI SESHA RAMANJANEYULU (Old Name) to SIRIGINEEDI SESHA RAMA VEERANJANEYULU (New Name) shall hence forth be known as SIRIGINEEDI SESHA RAMA VEERANJANEYULU.

CHANGE OF NAME

I, Fayyaz Ahamed, S/o. Mahmood Ahamed, Previously Called Fayyaz Ahmed (Old Name), Resident of D.No.15-8-3, Muslim Street No.1, Bhimavaram-534201, West Godavari District, Andhra Pradesh, Now Changed My name from Fayyaz Ahmed (old name) to Fayyaz Ahamed (New Name). Today onwards use my new name for all further transactions.

అత్తులూరి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర- ఏలూరు : ఏలూరు పట్టణ అభివృద్ధికి, కార్మిక సంఘాల నిర్మాణానికి ఎంతో కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే, సిపిఐ నాయకులు అత్తులూరి సర్వేశ్వరరావు ఆశయాలను, ఆదర్శా లను కార్మిక సంఘాల కార్యకర్తలు ఆదర్శంగా తీసు కోవాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వర రావు కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక వై ఎమ్ హెచ్ ఏ సెంటర్లో ఏలూరు పట్టణ పొగాకు పనివారల సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అత్తులూరి సర్వేశ్వర రావు 41 వర్ధంతి జరిపారు. ఈ కార్యక్రమానికి పొగాకు పని వారల సంఘం అధ్యక్షులు జోగి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. అత్తులూరి సర్వేశ్వరరావు స్మారక స్థూపానికి ఏఐటీయూసీ నాయకులు బండి వెంకటేశ్వరరావు పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అత్తులూరి సర్వేశ్వరరావు ఏలూరు పట్టణ కౌన్సిలర్, ఎమ్మెల్యేగా పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. పట్టణంలో పొగాకు, చుట్టల కార్మికులను, ముఠాకార్మికులను, రిక్షా కార్మికులను సమీకరించి సంఘాలు ఏర్పాటు చేసి వారి సమస్యలపై పనిచేసి ఆ కార్మికులకు అనేక హక్కులను రాయితీలను సాధించి పెట్టారని వెంకటేశ్వరరావు తెలిపారు. 103 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ కార్మిక వర్గానికి 44 చట్టాలను సాధించి పెడితే, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాల రాస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల హక్కుల రక్షణకై ఏఐటియుసి నిర్వహిస్తున్న పోరాటాలలో, ఉద్యమాలలో పొగాకు కార్మికులు అత్తులూరి సర్వేశ్వరరావు ఉద్యమ స్ఫూర్తితో పాల్గొనాలని బండి వెంకటేశ్వరరావు కోరారు. ఏఐటీయూసీ నాయకులు, పొగాకు పని వారల సంఘం గౌరవ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే మాట్లాడుతూ సర్వేశ్వరరావు, వీరమాచినేని విమలాదేవి సిపిఐకి ఎమ్మెల్యే , ఎంపీగా ఉంటూ ఏలూరులో జూట్ మిల్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి, తమ్మిలేరుకు రివిట్ మెంట్ నిర్మాణానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఏలూరు పట్టణంలో శాంతి స్నేహ సంఘీభావ సంఘాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ శాంతి కోసం అనేక కార్యక్రమాలను సర్వేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించారని డాంగే తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ సర్వేశ్వరరావు ఏలూరు పట్టణంలో జట్లు ముఠా, పొగాకు కార్మికుల సంఘాలు ఏర్పాటు చేసి వారికి అనేక హక్కులు, రాయితీలను సాధించి పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్య దర్శి ఎ. అప్పలరాజు, ఏలూరు పట్టణ పొగాకు పని వారల సంఘం నాయకులు గొళ్ళ నాగేశ్వరరావు, పుప్పాల శ్రీనివాసు, చింతపల్లి కూర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా వంతెన నిర్మాణ పనులు

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : తాడేరు వంతెన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురు వారం వంతెన నిర్మాణ పనులను పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లా డుతూ రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఈ వంతెన మీదుగా వెళ్లే సమయంలో వంతెనను పరిశీలించినట్టు తెలిపారు. వంతెన శిధిలావస్థకు చేరుకుందని గుర్తించామని, వంతెనకు రంధ్రం పడటంతో పాటుగా, రెయిలింగ్ కు ఇటుకలను పేర్చి ఉన్న దానిని కూడా చూడటం జరిగిందన్నారు. శిధిలావస్థకు చేరుకున్న ఈ వంతెన పై పెద్దపెద్ద వాహనాలు రాకపోకలు సాగిస్తే ప్రజల ప్రాణాలకు ఇబ్బంది ఉంటుందని భావించి వెంటనే వంతెన పై నుండి పెద్ద వాహనాలు వెళ్లకుండా గెడ్డర్లను ఏర్పాటు చేయడంతో పాటుగా, ఇనుప చట్రాన్ని వంతెన కు బిగించడం జరిగిందన్నారు. వంతెన నిర్మాణ పనులకు సంబంధించి రూ.1 కోటి 90 లక్షల నిధులను మంజూరు చేయించి, 9 సార్లు టెండర్లు పిలిచామన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో మరోసారి అంచనా లను రూ.2కోట్ల 30 లక్షల పెంచి ప్రతిపాదనలు చేసి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆయన వెంట ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కోడే యుగంధర్, చినమిల్లి వెంకటరాయుడు, కోమటి రాంబాబు, గొట్టుముక్కల పద్మరాజు, నా మన మహేష్, ఆర్ అండ్ బి డి ఇ రామరాజు, కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-లింగపాలెం: ముడిచర్లలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవ నాన్ని ఎంఎల్‌ఏ ఎలీజ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రావి రమాదేవి, ఎంపిటిసి ముల్లంగి ప్రభాకర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ అనపనేని శాంతారావు మండలస్థాయి నాయకులు అధికారులు పాల్గొన్నారు. సచివాలయ వ్యవస్థ వల్ల ప్రజలకు ఎంతో మేలు ప్రయోజనం కలుగుతుందని ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ అన్నారు. సచివాలయాల వల్ల పరిపాలన ప్రజల ముందుకు వచ్చిందని దేశంలోనే ఇది ఆదర్శ వంతమైన విదానంగా పేరు పొందిందని తెలిపారు. ప్రజలకు ప్రయోజనం కలిగే పథకాలను ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.

కాలువలో పడి యువకుడి మృతి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కర్రి శ్రీనివాస్ కుమారుడు కర్రి కార్తీక్ (22) కాలువలో పడి మృతి చెందాడు. కార్తీక్ డిగ్రీ చదువుకుని నిడదవోలు పట్టణంలో ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. నిడదవోలు నుండి తాడేపల్లిగూడెం మార్గంలో తాడేపల్లిగూడెం మండలం ఆరేళ్ల గ్రామం వద్ద రోడ్డు పక్కన గల కాలువలో తన ద్విచక్ర వాహనంతో పాటు పడిపోయి మృతి చెందాడని కొయ్యలగూడెం పట్టణ టైలర్ సంఘ సభ్యులు తెలిపారు. కార్తీక్ తండ్రి శ్రీనివాస్ పట్టణంలో లక్ష్మీ టైలర్స్‌లో పనిచేస్తుంటాడని, ఒక్కడే కుమారుడని తెలిపారు. కార్తీక్ మృతికి కారణం తెలియ రాలేదని టైలర్స్ సంఘ సభ్యులు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా జిల్లాలోని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశిం చారు. వరద పరిస్థితి, ముందస్తు చర్యలపై వివిధ శాఖల అధికారులతో గురువారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అధికార యంత్రాంగంను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గోదావరి నదికి వరద పెరుగుతున్న దృష్ట్యా వరద ప్రభావిత ప్రాంతాలలో ఎటువంటి ఆస్థి, ప్రాణ నష్టాలు జరగకుండా నివారించేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. ముందుగా వరద కారణంగా ముంపునకు గురయ్యే ప్రాంతా లను గుర్తించి, ఆయా ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలపై సంబంధిత మండలాల అధికారులు ప్రణాళిక రూపొం దించుకోవాలన్నారు. వరద ముంపు ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్న పునరావాస క్యాంపులలో అవ సరమైన క్యాంపుల వద్ద త్రాగునీటి హ్యాండ్ బోర్లు ఏర్పాటు చేయాలని డ్వామా పీడీని కలెక్టర్ ఆదేశించారు. 5 లక్షల వరకు వాటర్ ప్యాకెట్ లను సిద్ధం చేసి,3 లక్షల ప్యాకెట్లు వేలేరుపాడు మండలానికి, 2 లక్షల ప్యాకెట్లు కుక్కునూరు మండలానికి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని, 50 వేల క్లోరిన్ టాబ్లెట్స్ సిద్ధంగా ఉంచాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. కుక్కునూరు వేలేరుపాడు మండలాల్లో వరద పరిస్థితి,పునరావాస పనులను పరిశీలించేం దుకు గాను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఝాన్సీ రాణి లను అత్యవసరంగా వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.

కలెక్టరేట్‌లో 1800 233 1077 నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర -ఏలూరు : ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు,గోదావరి వరద నేపథ్యంలో అధికారులను ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అప్రమత్తం చేశారు. ఎటువంటి విపత్తు పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకుగాను జిల్లా కలెక్టరేట్ 24 గంటలపాటు పనిచేసే విధంగా 3 షిఫ్టులలో పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు భారీ వర్షాలకు సంబంధించిన సమా చారం తెలుసుకునేందుకు, సమస్యలు తెలియజేసేందుకు 1800 233 1077 నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జంగారెడ్డి గూడెం ఆర్డిఓ కార్యాలయంలో 9553220254 నంబరుతో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కుక్కునూరు తహశీల్దార్ కార్యాలయంలో 7013128597,9848590546 సంబర్లతో, వేలేరుపాడు తహశీల్దార్ కార్యాలయంలో 6309254781 నంబరు తో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆర్డీవో, జిల్లా అధికారులందరూ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి తగు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. వర్షాల కారణంగా కాలువలు, వాగులు దాటవద్దని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఫోటోలకే పరిమితమవుతున్న గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: గడపగడపకు మన ప్రభుత్వ కార్య క్రమం అపహాస్యం పాలు అవు తుందా..? అంటే అవుననే చెప్పాల్సి వస్తుంది. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల ప్రకారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా శాసన సభ్యులు, ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు వెళ్లి సమస్యలు తెలుసుకోవలసిన బాధ్యత ఉంది. ఇదేమీ ఆచరణలో పాటిం చడం లేదు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఫోటోలకే పరిమితం అవుతోంది. కొయ్యగూడెం పట్టణంలో గురువారం పోలవరం నియోజక వర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సచివాలయం రెండులో నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవలసిన శాసనసభ్యులు బాలరాజు ఎస్‌సి కాలనీలో ప్రజలను బయటకు పిలిచి వీధులలో రోడ్లపైనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వివరాలతో ముద్రించిన పుస్తకాన్ని ప్రజలకు అందజేసి ఫోటోలు దిగి వెళ్లిపోవడంతో ప్రజలు తమ సమస్యలను నేరుగా శాసనసభ్యులకు తెలియజేయవచ్చు అనుకున్న ఎస్ సి ప్రాంత ప్రజలకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిరాశను మిగిల్చింది. దీంతో అసహనం వ్యక్తం చేసిన ఆ ప్రాంత ప్రజలు ఫోటోలకే పరిమితమే తప్ప తమ ప్రాంత సమస్యల పరిష్కారాన్ని ఎవరికీ చెప్పుకోవాలో అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, ఎంపీడీవో బేబీ శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వైసీపీని గద్దె దింపుదాం

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్రంలో జరుగుతున్న దుష్ట పాలన అంతం కావాలంటే వైసీపీని గద్దె దింపాలని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ అన్నారు. గురువారం టిడిపి ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ బడేటి చంటి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు నగరంలో భారీ ర్యాలీ, ప్రదర్శన స్థానిక వసంత మహల్ సెంటర్లోని కనకదుర్గమ్మకు పూజలు నిర్వహించి ప్రారంభించిన ప్రదర్శన పాత బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా చింతల వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిం దన్నారు. మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం నిద్రపోతోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచా రాలు, అరాచకాలు జరుగుతున్నా నిందితులకు ఎటువంటి శిక్ష పడటం లేదని, బాధితులే శిక్ష అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాక్షస పాలన అంతం అయ్యేవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కడియాల విజయలక్ష్మి, నగర అధ్యక్షులు తవ్వా అరుణ్ కుమారి, కార్యదర్శి పిళ్ళారిశెట్టి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణులకు జల్ జీవన్ మిషన్‌తో స్వచ్ఛమైన నీరు



విశాలాంధ్ర - ముదినేపల్లి : గ్రామీణులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వర రావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని శ్రీహరి పురంలో సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల కాలంలో రూ25 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిం దన్నారు. కాకరవాడలో రూ43 లక్షల జలజీవన్ నిధులతో పైపులైన్ పనులు చేయడం జరుగుతుం దన్నారు. గ్రామస్తులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.మల్లేశ్వరి, తహసీల్దార్ కె. శ్రీనివాస్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ కాగిత రామారావు, ఆలయ ట్రస్టు బోర్డ్ చైర్మన్ శొంఠి నాగరాజు, నాయకులు రంగిశెట్టి నరసింహారావు, ఆనందాసు సత్యనారాయణ, గణేశుల సురేష్, ఆనందాసు శివ నాగేంద్ర, కొడవళ్ళ పూర్ణచంద్రరావు, కూనపురెడ్డి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి బ్రాహ్మణ సంఘం ల్యాప్‌టాప్ అందజేత

విశాలాంధ్ర -కైకలూరు : బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థికి లాప్ టాప్ ను అందించారు. మండలం లోని ఆటపాక గ్రామానికి చెందిన బందా నరసింహారావు మనవడు రాధాకృష్ణ పాలిటెక్నిక్ ఫైనల్ ఇయర్ చదువు తున్నాడు. అతని ఆర్థిక పరిస్థితి దృష్ట్యా లాప్ టాప్ కొనలేని పరిస్థితి లో ఉన్నందున కైకలూరు బ్రాహ్మణ సంఘాన్ని సంప్రదించారు.వెంటనే సంఘ పెద్దలు వెంటనే స్పందించి రూ:50000 రూపాయలు ఖరీదు చేసే లాప్ టాప్ ను కొని అతనికి అందచేయటం జరిగిందని బ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియచేసుకుంటూ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ముున్ము ముందు కూడా ఇదే విధంగా చదువుకునే బ్రాహ్మణ పేద విద్యార్థులకు సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కారక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ,గురజాడ ఉదయశంకర్,గొర్తి ప్రభాకర దీక్షితులు,బ్రాహ్మణ సంఘం అధ్యక్షలు ముత్తం రాజు శర్మ, వెంపాటి విష్ణు, చావాలి శంకర్,బందా నారాయణ,బందా శేఖర్,శ్యామలాంబ అమ్మవారి దేవస్థాన కార్యనిర్వహణ అధికారి వి.ఎస్.కే.శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

22న హేలాపురి కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-దెందులూరు: ఏలూరు జిల్లాలోని దెందులూరు మండలం వేగవరం హేలాపురి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, అరసవల్లి అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 22,23 తేదీలలో ఉదయం గం.10 గంటల నుండి సాయంత్రం గం.5 గంటల వరకు హేలాపురి కళాశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు అరసవల్లి అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ , హేలాపురి కళాశాల వైస్ ప్రెసిడెంట్ అరసవల్లి అరవింద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో 3వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు తెలిపారు. ఏలూరు పరిసర ప్రాంత యువకులకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇతర వివరముల కొరకు హేలాపురి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, అరసవల్లి అరవింద్ చారిటబుల్ ట్రస్ట్ వారి నెంబర్ 91 9989914587, 91 94592 56666 నందు సంప్రదించాలని తెలియజేశారు.

సిఆర్ఆర్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-ఏలూరు: సర్ సి. ఆర్. రెడ్డి కళాశాల పి.జి. కోర్సులలో దివీస్ లాబరేటరీస్ విశాఖపట్నం వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ప్రాంగణ ఎంపికలకు పి.జి. కళాశాల లో చివ రిసంవత్సరం నాల్గవ సెమిస్టర్ చదువుతున్న యం. ఎస్సీ. ఆర్గానిక్ కెమిస్ట్రీ, యం. ఎస్సీ, ఎనలిటికల్ కెమిస్ట్రీ, డిగ్రీ కళాశాలలో చివరి సెమిష్టర్ చదువుతున్న బి.ఎస్సీ. కెమిస్ట్రీ విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపిక విధానంలో మొదటి దశ వ్రాత పరీక్ష, రెండవ దశ టెక్నికల్ ఇంటర్వ్యూ ద్వారా జరిపారు. హాజరైన మొత్తం 125 మంది అభ్యర్థులలో 80 మంది ఎంపికైనట్లు దివీస్ కంపెనీ ప్రతినిధులు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను సర్ సి.ఆర్. రెడ్డి విద్యా సంస్థల అధ్యక్షులు అల్లూరి ఇంద్రకుమార్, కార్యదర్శి డాక్టర్ యం.బి.ఎస్.వి. ప్రసాద్, సి.ఆర్.ఆర్. డిగ్రీ కరస్పాండెంట్ డాక్టర్ కె.ఎస్. విష్ణు మోహన్, పీజీ కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాస రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎ. రామరాజు, ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ వి.ఆర్.ఎస్. బాబు యలమర్తి, కెమిస్ట్రీ విభాగాధిపతి డా. జి. రాము, కెమిస్ట్రీ అకాడెమిక్ విభాగాధిపతి డా.జి.ఆర్. సత్యనారాయణ, అభినందించారు.

మెనూ తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర-పెదపాడు: మధ్యాహ్న భోజన పథకంలో నిర్దేశించిన మెనూ ను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు గంజిమాల దేవి అధికారులను ఆదేశించారు. పెదపాడు మండలం వట్లూరులోని జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ విద్యార్థినులకు సరఫరా చేస్తున్న ఆహారాన్ని పరిశీలించి, విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పేరుతో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నది, రోజుకు ఒక మెనూని నిర్దేశించి ఆ ప్రకారమే భోజనం అందించాలని ఆదేశించిందన్నారు. మధ్యాహ్న భోజనంలో మరింత పోషక విలువలు పెంపొందించేందుకుగాను రాగిజావను కూడా అందిస్తున్నదన్నారు. మధ్యాహ్న భోజనం పూర్తి స్థాయిలో రుచిగా, పౌష్టికాహారంతో ఉండేలా చూడాల్సిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులదేనన్నారు. అనంతరం పాఠశాలలో బియ్యం, కందిపప్పు, ఇతర సరుకుల వివరాలను రిజిస్టర్ ప్రకారం తనిఖీ చేశారు. అనంతరం వట్లూరులోని అంగన్వాడీ కేంద్రాన్ని, డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకు పాఠశాలను, పి.హెచ్.సి. ఆకస్మికంగా తనిఖీ చేశారు. జంగారెడ్డిగూడెం, బుట్టాయి గూడెం, జీలుగుమిల్లి, ఏలూరు, పెదవేగి మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, పరిశీలిం చారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సత్యనారాయణ రాజు, డీఈ ఓ శ్యాం సుందర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రామరాజు, తూనికలు కొలతల ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, ఐ సి డి ఎస్ పీడీ పద్మావతి, ప్రభృతులు పాల్గొన్నారు.

బైక్ బాధితురాలికి నష్టపరిహారం చెల్లిస్తూ తీర్పు

విశాలాంధ్ర-ఆకివీడు : మోటార్ సైకిల్ బాధితురాలకు ఏలూరు జిల్లా వినియోగ దారుల కమిషన్ న్యాయం చేస్తూ తీర్పు ఇచ్చిందని జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య అన్నారు. గురువారం విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఆకివీడు పోస్టుమాస్టర్ గా పనిచేస్తున్న రాసాబత్తుల నవీన్ కుమార్ భార్య శ్యామల ఏలూరుపాడు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ ఏలూరు గూడా ఈ బైక్ షో రూమ్ లో 34 నెలల క్రితం ఎలక్ట్రికల్ బైక్ కొనుగోలు చేస్తే ఆ బైక్ బ్యాటరీ చెడిపోయి బైక్ పని చేయకపోవడంతో షోరూం వారిని అడిగిన తగిన పరిష్కారం లేకపోవడంతో జిల్లా వినియోగదారుల సంఘం వారిని ఆశ్రయించడంతో వినియోగదారుల కమిషన్ లో డీలర్ పై ఫిర్యాదు చేశారు.ఆమె చెల్లించిన రూ.69 వేలకు తొమ్మిది శాతం వడ్డీ కలిపి మొత్తం నగదు ఆమెకు చెల్లించాలని వినియోగదారుల కమిషన్ తీర్పు ఇచ్చినట్లు బంగారయ్య తెలిపారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ తమకు న్యాయం చేసిన వినియోగ దారుల సంఘానికి, తమ తరుపున వాదించిన ఏలూరు లాయర్ భీమేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు నగరంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సదస్సు

విశాలాంధ్ర-ఏలూరు: రైతాంగ సమస్యలపై సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) జిల్లా సదస్సు నేడు స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరుగుతున్నదని (ఎస్.కె.ఎం) జిల్లా నాయకులు తెలిపారు. ఈ మేరకు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు,కె.శ్రీనివాస్,ధర్మల సురేష్,రాజనాల రామ్మోహనరావు,పి.శ్రీనివాస్,ఎస్.కె.గౌస్,ఎస్.కె.బాషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక, ప్రజాసంఘాల ప్రతినిధులు, రైతులు, కార్మికులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అరాచక పాలనకు అంతం పలకాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు అంతం పలకాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. గురువారం ఆమె స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితపై అసభ్యకరంగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో మహిళలకు గౌరవం లేదని, మహిళా సమస్యలపై పోరాటం చేస్తుంటే స్పందించలేక మహిళలపై అసభ్య పదజాలంతో దూషిస్తూ కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి ఇకనైనా తన మొండివైఖరి విడనాడి మహిళా పక్షపాతిగా నిరూపించుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సావిత్రి, పద్మ, కొత్త రమ,గౌరీ పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు నిర్మించండి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: పరింపూడి గ్రామపంచాయతీ కొయ్యలగూడెం పట్టణంలో గల చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ వద్ద ఉన్న పంచాయతీ స్థలంలో మంచి నీటి ట్యాంక్ నిర్మించడానికి కృషి చేయాలని పరింపుడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయకుమారి, వార్డ్ సభ్యులు రాచూరి మదన్,పోలవరం శాసన సభ్యులు తెల్లం బాలరాజుకు గురువారం కొయ్యలగూడెంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందజేశారు. కొయ్యలగూడెం పట్టణంలో జనాభా ఎక్కువగా ఉండటం వలన మంచినీటి సమస్య ఎక్కువ ఉన్నదని పంచాయతీ స్థలంలో మంచినీటి ట్యాంక్ నిర్మాణం చేపడితే కొయ్యలగూడెం పట్టణ ప్రజలకు మంచినీటి కొరత ఉండదని శాసనసభ్యులకు సర్పంచ్ తెలియజేశారు. తెల్లం బాలరాజు సానుకూలంగా స్పందిస్తూ ప్రజా ప్రతినిధులు సమావేశమై జనాభా ఎక్కువ ఉన్న ప్రాంతాన్ని బట్టి అవసరమైన చోట మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు తెల్లం బాలరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మంతెన సోమరాజు, మాజీ ఎంపీపీ మట్ట సత్యనారాయణ,ఎంపీటీసీ సభ్యులు గంట శ్రీనివాసరావు, చింత శ్రీదేవి, ముప్పిడి చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యంను పరామర్శించిన ధర్మరాజు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామానికి చెందిన జనసేన నాయకులు రామేన సుబ్రహ్మణ్యం తల్లి మరణించటంతో గురు వారం వారి కుటుంబ సభ్యులను ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్స మట్ల ధర్మరాజు పరామర్శించారు. ఆయనతో పాటు చింతలపాటి బాసి రాజు ,సూరత్తుల అయ్యప్ప, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.

99 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు హై స్కూల్ నందు రాష్ట్రీయ బాల స్వస్త్ కార్య క్రమంలో భాగంగా స్థానిక హెల్త్ సబ్ సెంటర్ సిబ్బంది గురువారం స్కూల్ లో 99మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ శాతం పరీక్షలు, ఎత్తు బరువు కొలతలు చూడడం జరిగినట్లు పాఠశాల హెచ్ఎం ఏ ఎస్ ఎస్ బి ఆర్ ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా లెప్రసి నోడల్ పర్సన్ నామాల రాజు మాట్లాడుతూ హిమోగ్లోబిన్ శాతం పరీక్షలు మూడు భాగాలుగా విభజించి 7శాతం కన్న తక్కువ గా విద్యార్థులు పట్ల వారి యొక్క ఆహారపు అలవాట్లు, ఐరాన్ మాత్రలు తీసుకొనుట లో ప్రత్యేక శ్రద్ధ చూపించుట జరుగుతుందని ప్రతి గురువారం పాఠశాలలో ఐరాన్ మాత్రలు అందించుట ప్రతి 6నెలలకు ఒకసారి నులిపురుగు నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయుట జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్ రెడ్డి, వి శ్రీనివాస్,వెంకటేశ్వర రావు, ఏఎన్ఎం శివ కుమారి, ఆశ కార్య కర్తలు వర లక్ష్మీ, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి

విశాలాంధ్ర- భీమడోలు: భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న బాలిక బుధవారం మృతిచెందింది. ఇందుకు వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యమే కారమణమని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ధర్నాకు దిగారు. భీమడోలు పంచాయతీ పరిధి అర్జావారిగూడెం గ్రామానికి చెందిన అంగులూరి చిన్నారి అనే బాలిక జ్వరంతో బాధ పడుతుండగా చికిత్స కోసం కుటుంబ సభ్యులు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్చారు. చికిత్స అందించకుండా సిబ్బంది కాలయాపన చేశారని ఆరోపించారు. బాలికకు మెరుగైన చికిత్స అవసరమైతే మరో వైద్యశాలకు తీసుకువెళ్లాలని కనీసం తమకు చెప్పలేదంటూ వైద్యాధికారులతో వాగ్వాదానికి దిగారు. తమకు న్యాయం చేయాలని, బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ వైద్యశాల ఆవరణలో బైఠాయించి నినాదాలు చేశారు. భీమడోలు సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ ఐ చావా సురేష్ పోలీసు సిబ్బందితో అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

వీఆర్ఏల దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-పాలకొల్లు: ఏపీ గ్రామ రెవెన్యూ సహాయక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వీఆర్ఏల సమస్యల పరిష్కారానికై దశల వారి ఆందోళనలను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పాలకొల్లు పట్టణం తహాసిల్దార్ కార్యాలయం ఎదురుగా వీఆర్ఏలు నిరసనలు దీక్ష చేపట్టారు. పే స్కేల్ అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న అందరిని వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులకు విఆర్ఓ అటెండర్ వాచ్‌మెన్ ప్రమోషన్స్ ఇవ్వాలని, డీఏ రికవరీ నిలిపివేసి, డిఏ తో కూడిన వేతనం అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లతో తాసిల్దార్ కార్యాలయం వద్ద వీరు నిరసన దీక్షను చేపట్టారు. తమ డిమాండ్ల సాధనకై అలుపెరుగని ఆందోళన చేస్తామని వీఆర్ఏలు స్పష్టం చేశారు. ఆగస్టు 7, 8 తేదీలలో జిల్లా కలెక్టరేట్ల వద్ద దీక్షలు జరుగుతాయని, ఆగస్టు 23, 24 తేదీలలో విజయవాడలో రాష్ట్రస్థాయి దీక్షలు జరుగుతాయని, ఆగస్టు 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. సీఎంను నేరుగా కలిసి సమస్యలు విన్నవిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఏ సంఘ అధ్యక్షులు రాపాక నరేష్, సెక్రటరీ తంగెళ్ళ గోవింద్, ట్రెజరర్ తాడిపత్రి వెంకటేశ్వరరావు, మర్రే వరప్రసాద్, దాకరపు శివకుమార్, దేవరకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు మండలం తిళ్ళపూడి గ్రామ సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ నడపన శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన ధ్రువపత్రములు పంపిణీ చేసారు. శాసన మండలి సభ్యులు, పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ కవురు శ్రీనివాస్ చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు మండల జడ్పిటిసి సభ్యులు నడపన గోవిందరాజులు నాయుడు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంగాని వెంకటేశ్వరరావు, మండల అధికారులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్స్, లబ్దిదారులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు తప్పుడు సమాచారం అందించేది ఎవరు?

విశాలాంధ్ర-చాట్రాయి: తెలుగు తమ్ముళ్ల ఎత్తులు పై ఎత్తులు రాజకీయ వ్యూహ ప్రతి వ్యూహాలతో సాక్షాత్తూ టిడిపి అధినేత చంద్రబాబునే పక్కతోవ పట్టించి తప్పుడు సమాచారం అందించేది ఎవరు అనే విషయం రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన ఘటన నిదర్శనం అని సస్పెన్షన్ కు గురైన వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు ఆగ్రహించిన తీరు మాట్లాడిన మాటలతో చంద్రబాబుని పక్కాగా పక్కదోవ పట్టిస్తున్నారని తప్పుడు సమాచారం అందిస్తున్నారని చంద్రబాబు వ్యాఖ్యలే, వీడియో క్లిప్పింగ్స్ దీనికి నిదర్శనం అంటున్నారు.టిడిపి నూజివీడు నియోజక వర్గంలో ముఠా తగాదాలు రోజు రోజుకి ఉధృతం అవుతున్నాయి. నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న ముద్రబోయిన వెంకటేశ్వరరావు తెలుగు యువత చాట్రాయి మండల అధ్యక్షులు బొంతు సతీష్ ను పదవి నుండి తొలగించి వేరే వారిని నియమించడం, తెలుగు మహిళ చాట్రాయి మండల అధ్యక్షురాలు ఊట్ల ధనలక్ష్మిని ఒకటో నెంబర్ బూత్ కన్వీనర్ బాధ్యతల నుండి తొలగించి వేరే వారిని నియామకం చేయడంతో బాధితులు జిల్లా పార్టీ వారి దగ్గరకు వెళ్ళినా ప్రయోజనం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నియోజకవర్గం లోని వందలాదిమంది చంద్రబాబుని కలిసి సమస్యలు చెప్పుకోవడానికి వెళ్ళారు. వీరు అక్కడకు వెళ్లకముందే చంద్రబాబు ముందు ధర్నా చేయడానికి, తిరుగుబాటు చేయడానికి నూజివీడు నుంచి పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని వాస్తవ విరుద్ధమైన సమాచారాన్ని చంద్రబాబుకి అందజేయడంతో చంద్రబాబు కార్యాలయానికి చేరుకోవడంతోనే తెలుగుదేశం వర్ధిల్లాలి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ కారు దిగుతున్న చంద్రబాబు వద్దకు తెలుగు తమ్ముళ్లు చేరుకునే ప్రయత్నం చేశారు. కారు దిగిన చంద్రబాబు విషయం ఏమిటో తెలుసుకోకుండానే ఎందుకు వచ్చారని కనీసం అడగకుండా చెప్పింది వినకుండానే మీరు పార్టీ కార్యాలయం ముందు ఈ విధంగా ప్రవర్తిస్తే నేను మీకు సీటు ఇస్తానా ఎవరో పంపిస్తే వచ్చి మీరు కార్యాలయం ముందు నేను భయపడి మీరు చెప్పిన వారికి సీటు ఇస్తానా అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో అక్కడకు వెళ్లిన వారంతా ఖంగు తిన్నారు. మరల వెంటనే తేరుకునిమేము వచ్చింది సీటు కోసం కాదు సార్ మా పదవులనుండి ఇష్టారాజ్యంగా తొలగిస్తున్నారని, మా ఆవేదన తెలపడానికి వచ్చాం అనడంతో 7మంది కమిటీ సభ్యులతో మాట్లాడడానికి అవకాశం కల్పించి వారితో చర్చలు జరిపి వారు చెప్పింది మొత్తం సావధానంగా విన్నట్లు తెలుస్తోంది.

స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ అవార్డుకు భీమడోలులో బృందం పర్యటన

విశాలాంధ్ర-భీమడోలు: స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ అవార్డు సాధనకు జాతీయస్థాయిలో నామినేట్ అయిన భీమడోలు గ్రామపంచాయతీని ఆశాఖకు చెందిన థర్డ్ పార్టీ విభాగం గురువారం సందర్శించిందని జిల్లాపంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ విభాగం తరుపున తనీఖీ అధికారిగా హిస్పోసిస్ హాజరు కాగా జిల్లా యంత్రాంగం తరఫున జిల్లా పంచాయతీ అధికారితో పాటు జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం జిల్లా సమన్వయకర్త శిరీష పాల్గొన్నారు. భీమడోలు ఈవోఆర్డి ముత్తయ్యతో పాటు పంచాయతీ కార్యదర్శి ఎస్.ఠాగూర్, డిఎల్పిఓ కె.పి.చంద్రశేఖర్ సహకరించారు. ఈసందర్భంగా వివిధ కార్యాలయాలు, పాఠశాలలు, పురవీధులు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, అంగన్వాడిలతో పాటు 15 నివాస గృహాలను బృందం పరిశీలించింది. కార్యక్రమంలో భీమడోలు జడ్పిటిసి తుమ్మగుంట భవాని , గ్రామ సర్పంచ్ పి.సునీత ,స్వచ్ఛంద సంస్థ చైతన్య యువజన సంఘం అధ్యక్షులు డాక్టర్ పి. మాన్సింగ్ ,వైసీపీ ప్రముఖులు రామకుర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన సీఎం

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రజా సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని జనసేన గోపాలపురం నియోజక వర్గం కన్వీనర్ దొడ్డిగర్ల సువర్ణరాజు విమర్శించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సువర్ణ రాజు మాట్లాడుతూ నవరత్నాల పేరుతో సంక్షేమాన్ని నూరుశాతం చేశానంటూనే దేశానికి వెన్నెముకైన యువత పట్ల ముఖ్యంగా దళిత బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు డిగ్రీ పీజీ కళాశాలలో చదువు తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ మంజూరు చేయకుండా వారి జీవితాలతో ఆడుకుంటున్నాడని దుయ్యబట్టారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో 20 కుటుంబాలలోని యజమానులు ప్రాణాలు కోల్పోతే సానుభూతి చూపని వ్యక్తి జగన్ అని గుర్తు చేశారు. మృతి చెందిన కుటుంబాలకు పవన్ కళ్యాణ్ ఒక్కొక్క కుటుంబానికి 20 వేల రూపాయలు చొప్పున సహాయం అందించి ఆదుకున్నారని గుర్తు చేశారు. జనసేన నియోజకవర్గ నాయకులు కాట్నం గణేష్, చోడసాని బాపిరాజు, పోసిన గణపతి, ప్రగడ రాంబాబు, ధోర్నా శ్రీను, మాలే సతీష్, గెద్దాడ సత్యనారాయణ, నాగేంద్ర, రాపాక శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్ షిప్‌కు వేణు ఎంపిక

విశాలాంధ్ర - పెద్దాపురం : రిలయన్స్ ఫౌండేషన్ ప్రతీ ఏటా అందించే డిగ్రీ విద్యార్థుల స్కాలర్ షిప్‌కు పెద్దాపురం మహారాణి కళాశాల విద్యార్థి సాధనాల వేణు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ టి. వీరయ్య చౌదరి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులకు ప్రకటనలు చేస్తూ డిగ్రీ మూడేళ్లకు ఫౌండేషన్ ద్వారా అందించే లక్షా 50వేల స్కాలర్ షిప్‌కు ఇంటర్లో 80 శాతం పైగా మార్కులు సాధించన వేణు అర్హత సాధించిందన్నారు. బీఎస్సీ ఎంపీసీ మొదటి సంవత్సరంలో మంజూరైన 50 వేల రూపాయల నగదు ఆమె ఖాతాలో జమ అయిందని ప్రిన్సిపల్ వీరయ్య చౌదరి తెలిపారు. స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థిని వేణును కరస్పాండెంట్ జాస్తి రమేష్ వీరయ్యచౌదరి, అధ్యాపక పురం అభినందించారు.

మానవతా విలువలు ప్రతి ఒక్కరిలో పెరగాలి

విశాలాంధ్ర - రాజానగరం : మానవతా విలువలు ప్రతి ఒక్కరిలో పెరగాలని, విద్యాబుద్ధులతో పాటు పక్కవారికి సహాయం చేసే తత్వాన్ని చిన్నప్పటినుండే పిల్లలకు నేర్పించాలని డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ వారి మాటలు అధినేత సుంకర వెంకటేశ్వరరావు అన్నారు. పార్లమెంట్ పరిధిలోని రంగంపేట మండలం దొంతమూరు గ్రామంలో సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మగ్గం రెండవ బ్యాచ్ శిక్షణ తరగతులను గురువారం ఘనంగా ప్రారంభించారు. దీనిలో భాగంగా శిక్షణ పొందేం దుకు వచ్చిన మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్ కిట్లు అందజేశారు. శిక్షణలో భాగంగా సుమారు 50 మంది మహిళలకు కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ సుంకర వీరాస్వామి, శిక్షకురాలు గంధం కృష్ణ వేణి,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి మదర్ థెరిస్సా మేరీ ఎలిజిబెత్ రాణి

విశాలాంధ్ర-పెనుమంట్ర: పదవీ విరమణ వారి వృత్తికే గాని ప్రవృత్తికి కాదు, నేటి మదర్ థెరిస్సా సిడిపివో మేరీ ఎలిజిబెత్ రాణి అని జెడ్పిటిసి కర్రి గౌరీసుభాషిని అన్నారు. అధికారులు అంకితభావంతో పనిచేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అయితే వారు పదవీ విరమణ అనంతరం సైతం ప్రజలు బాగా గుర్తు పెట్టుకుంటారని జెడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిని అన్నారు. శిశు సంక్షేమ శాఖ పెనుమంట్ర ప్రాజెక్ట్ కార్యాలయంలో సిడిపివోగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ స్వచ్ఛందంగా పదవి విరమణ చేసిన సిడిపివో కాటం మేరీ ఎలిజిబెత్ రాణిని బంగారు రాజు దంపతులకు అంగన్వాడి సూపర్వైజర్లు, సిబ్బంది ఆధ్వర్యంలో దుశ్శాలువతో పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ కాటం మేరీ ఎలిజిబెత్ రాణి పెనుమంట్ర ప్రాజెక్ట్ పరిధిలోని పెనుమంట్ర, పెనుగొండ, ఆచంట మండలాల్లో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధిలో కృషి ఎనలేని దాని సుభాషిని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆత్మీయులు, బంధువులు, సహ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆదిత్యలో అంతర్జాతీయ చదరంగ దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ చరంగం దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవిశంకర్ తెలిపారు. విద్యార్థులకు చదరంగ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా రవిశంకర్ మాట్లాడుతూ 1924లో అంతర్జాతీయ చెస్ ఫెడరేషన్ (ఫిడే) స్థాపించబడిన రోజున ప్రతి సంవత్సరం జూలై 20న అంతర్జాతీయ చదరంగం దినోత్సవాన్ని జరుపుకుంటారని, చెస్ ఆడటం ద్వారా మెరుగైన ఆలోచనలు కలుగుతాయని మెదడు చురుకుగా పనిచేస్తుందని వివరించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కె సాయి ప్రియాంక, ఏ ఎస్ గాయిత్రి, పి డి కిరణ్, డాక్టర్ కె రామకృష్ణ, కె. కీర్తి సాయి, పి వినీల, ఎన్. దివ్య, బి ఎన్‌బి వైదేహి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన

విశాలాంధ్ర -మండపేట : కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూకల బలరాం అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. తమను పర్మినెంట్ చేయాలని, సంక్షేమ పథకాలు తమకూ వర్తింప చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని సీఎం జగన్ ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలన్నారు. ఎన్నో ఏళ్ళుగా మున్సిపాలిటీల్లో పని చేస్తూ కాంట్రాక్టు కార్మికులు గానే వుండి పోయారన్నారు. ఏళ్ళ తరబడి గొడ్డు చాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వాలు కార్మిక సమస్యల పరిష్కారంలో విఫల మయ్యాయన్నారు. జగన్ కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి నేడు ఆ ఊసే ఎత్తకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జగన్ మనసు మార్చుకొని కాంట్రాక్టు కార్మికుల పనిని గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మున్సిపల్ వర్కర్స్ అధ్యక్షుడు బంగారు కొండ, ప్రధాన కార్యదర్శి కొమారపు సరేంద్ర, లోవరాజు, విజయ్, రాజు, భాను, హేమలత, కార్మికులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పెదపూడి : గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని సచివాలయం కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి. అవసరమైన చర్యలు చేపట్టాలని కాకినాడ డీఎల్పీఓ టీ అన్నామణి అన్నారు. పెదపూడి సచివాలయాన్ని ఆమె గురువారం ఆకస్మికంగా సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించారు. అంతకు ముందు గ్రామంలో పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు మరింత మెరుగుపర్చాలన్నారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయని దీంతో అంటువ్యాధులు ప్రబలి అవకాశ ఉందన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది. సచివాలయం సిబ్బంది గ్రామాల్లో పర్యటించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డెంగీ, వైరల్ జ్వరాలు సోకకుండా ముందుగానే తగిన చర్యలు చేపట్టాలన్నారు. మురుగు గుంటల్లో బ్లీచింగ్ చల్లించాలన్నారు. తాగునీరు క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందకి నిబంధనల ప్రకారం అందించాన్నారు. సచివాలయం సేవలను ప్రజలకు అందుబాటులో అందజేయాలన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలు తెలిపే ప్రదర్శన బోర్డులు సచివాలయం బయట ఏర్పాటు. చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మన్యం శ్రీనివాసు చౌదరి, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, బాల త్రిపుర సందరి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికి మేలు

విశాలాంధ్ర - కిర్లంపూడి : కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం ఎస్ తిమ్మాపురంలో గురువారం సర్పంచ్ మండేటి వీరలక్ష్మిపెద్దిరాజు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం సచివాలయ ఆవరణలో జరిగింది. కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ జగనన్న సురక్ష కార్యక్రమానికి విచ్చేశారు. ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అనేక మందికి అర్హులకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరు పేదలకు సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వనపర్తి వీరభద్రరావు, రాసనబోయిన శ్యామ్, కో ఆప్షన్ సభ్యులు మీకా, ఉమ్మిడి దొరబాబు, గొల్లపల్లి చక్రధర్, ఆర్ఐ సత్య ప్రసాద్, పిఏపిఆర్డి, ఆర్ వీర్రాజు, పంచాయతీ సెక్రటరీ రామరాజు, ఏఎస్ఐ రామకృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ నేలపాటి వెంకటలక్ష్మి, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సబ్సిడీ బియ్యం దుకాణం ప్రారంభం

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట శ్రీ బాలాజీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద సబ్సిడీపై రైసు, కందిపప్పు విక్రయించే దుకాణాన్ని ఎంఎస్ఓ జీఎం ఎం కృష్ణ ప్రారంభించారు. బిపిటి రకం కేజీ బియ్యం 46 రూపాయలకు, కందిపప్పు 136 రూపాయలకు పేద ప్రజలకు విక్రయించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.